ప్రశ్న: యేసును యెరూషలేము దేవాలయములోని అవినీతితోను, పరిసర ప్రాంతాలలలోని జాతుల అనగా " కనానుయొక్క కుక్కలు " లేక క్రూరురాలైన యెజెబెలుయొక్క అధర్మముయొక్క భావనలతో తన మనసును నింపుకొనిన యౌవన యూదా మత బోధకునిగా నేను చూచుచున్నట్లు నాకనిపించుచున్నది. యేసు, యెజెబెలు రాణి పట్ల కోపమును ప్రదర్శించి ఆమె పిల్లలను నరకమునకు ఖండించుట లేక వేరొక జాతినుండి వారిని తీసికొనివచ్చి చంపుమని తన శిష్యులకు ఆజ్ఞాపించుటను గూర్చి వర్ణించే వాక్య భాగములు కలవు. ఇది నిజంగా కోపముతో కూడిన యౌవన యేసేనా? ఎవరు చెప్పినా వినని ఉద్రేకపూరితమైన యౌవన యేసుకు 'క్రీస్తు' లేక 'రక్షకుడు' అనే బిరుదులను ఇవ్వటం నాకు ఆయనను ఎదో ఉన్నతమైనవాడిగా చేయడంలాగ కనిపిస్తుంది. యేసు రక్షకుడు అనే భావన తరువాతి కాలములో వ్రాయబడినదని అనుకొంటాను ఎందుకంట యేసు ఆ దినాలలో చెడుతనానికి వ్యతిరేకముగా ఉండిన కేవలము ఒక ఉద్రేకపూరితమైన యౌవన తత్త్వవేత్తగా ఉండెను. మీరేమనుకొంటున్నారు?

జవాబు: ఇది చాల ఆకర్షణీయమైన ప్రశ్న! యెరూషలేము దేవాలయములోని ఆచారములతో యేసుకు నిజంగా మనసు చాల చెదరిపోయింది. ఆ దినాలలోని పాపము మరియు అవినీతిని గూర్చి ఆయున ఎంతో ఉద్రేకపూరితముగానుండెను. యేసు రూకలు మార్చువారిని దేవాలయపు ఆవరణములోనుండి అల్లిన కొరడాతో వెళ్ళగొట్టిన ఘట్టమును గూర్చి ఒకదానితో మరియొకటి పొందిక కల్గియున్న నివేదికలు, క్రొత్త నిబంధనలో నాలుగు వివిధ గ్రంథకర్తలచేత (మత్తయి 21:12, మార్కు 11:15, లూక 19:45 మరియు యోహాను 2:15) వ్రాయబడినవి. యేసుయొక్క మాటలు, " ' నా మందిరము సమస్తమైన అన్యజనులకు ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడలేదా? ' అయితే మీరు దానిని 'దొంగల గుహ'గా చేసితిరనెను. "అని వ్రాయబడినవి. యేసుయొక్క ఈ వాక్యము పాత నిబంధనలోని యెషయా ప్రవక్త (56:7)లోని ఉదహరించదగిన వాక్యము. అక్కడ జరిగినదేమనగా బయటి ఆవరణము లేక యూదేతర ప్రజలయొక్క ఆవరణము, యెరూషలేమునకు ప్రయాణముచేసి వచ్చిన యాత్రికులనుండి డబ్బు సంపాదించు స్థలముగా మార్చబడినది. వేరే

విధంగా చెప్పవలెనంటె, ఈ ఆవరణము ఈ ప్రజలకు ప్రార్థనా స్థలముగా ఉంచవలసిన దానికి బదులు ఈ ప్రజలను వారికి ఉపయోగకరంగా చేసికొనే స్థలంగా మార్చివేసిరి. ఆ స్థలము ఆయా జాతులకు ఆశీర్వాదకరముగా నుండవలసినదానికి బదులు ప్రధాన యాజకులకు లాభకరముగానుండే స్థలముగా మారినది. యేసుయొక్క ఆగ్రహామునకు కారణము ఇదే. ఇశ్రాయేలే ఆయా జాతులకు ఆశీర్వాదకరముగా నుండవలసినది, కాని ఇక్కడ ప్రధాన యాజకులు యూదేతర ప్రజలనుండి లాభమును సంపాదించుకొను స్థలముగా వాడుకొనుచున్నారు. యేసుయొక్క నోటియందు ఉంచబడిన మాటలను గూర్చి, యేసునుగూర్చి ప్రజలు ఎన్నో సంగతులు చెప్తారు. యేసుయొక్క మాటలనుగూర్చి ఎన్నో నివేదికలు ఇవ్వబడినవి. మనము సరియైన సత్యములను కలిగియున్నామని నిశ్చయించుకొనుట నిజముగా చాల సహాయకరముగా ఉండును. బైబిలులో వాస్తవంగా ఏమి ఉందో, యేసుయొక్క మాటలుగా ఏమి వ్రాయబడినవో స్పష్టము చేసికొనుటకు సహాయము చేసెదను. మొదటిగా, యెజెబెలును దుష్టురాలై దేవునిని వ్యతిరేకించిన రాణిగా ఉండెను(రాజులు మొదటి గ్రంథములో చూడండి). రెండవదిగా, " కానాను కుక్కలు "గురించిన వాక్యభాగము లేదు. ఒక స్త్రీ బల్ల క్రింద పడిన రొట్టె ముక్కల కొరకు ఆశించే కుక్క వలె ఆమె ఉండినదని ఒక సాదృశ్యమును వాడిన వాక్యభాగమున్నది. మూడవదిగా, యేసు వేరే జాతినుండి ప్రజలను తెచ్చి చంపుమని తన శిష్యులకు ఆజ్ఞాపించిన వాక్యభాగము ఖచ్చితంగా లేనేలేదు, ఈ అర్థమునిచ్చేదానికి సంబంధించినది కూడాలేదు. అదృష్టవశాత్తు, బైబిలు ఈ ప్రపంచములో అత్యుత్తమమైన స్పష్టమైన రుజువు కల్గిన గ్రంథము. మనము ఊరకనే చూచి ఏమి వ్రాయబడి ఉందో తెలిసికొనవలెను.

పైన చెప్పబడిన వాక్యభాగములు అసలు లేవు. కాని ఉనికిలోలేని, మీరు అనుకొనిన వాక్యభాగములు మరియు యేసుయొక్క మాటలను వ్రాసినందుకు ఆందోళన చెందవద్దు. అర్థము చేసికొనుటకు అవకాశమున్నది. ఇటువంటిది చాలమంది ప్రజలకు సర్వసాధారణము. అందరు ఈ విషయమై ఏదో ఒకసారి నేరస్థులుగా ఉండినారు. నేను కూడ ఈ విధమైన తప్పిదమును చేసియున్నానని ఖచ్చితంగా చెప్పగలను. చాలమంది ప్రజలు యేసును గూర్చి చాల విషయములు చెప్తారు. యేసు వారి నమ్మకమునకు మద్దతునిస్తున్నట్లు ప్రతివారు

అనుకొనుచు చెప్తారు. కొన్ని సార్లు ఈ విధంగా "చదువుట" (అర్థము చేసికొనుట) వేదాల విషయములో కూడా సత్యమని నేను కనుగొనుచున్నాను. వేదాలలో అసలు లేని విషయాలను ఉన్నట్లుగా చెప్పే ప్రజలు ఉన్నారు. వేరే ఇతర ప్రజల గురించి, వాక్యభాగములనుగురించి మన స్వంత అభిప్రాయములు చెప్పుట మానవ స్వభావము. అందుచేత అసలైనవి మరియు ప్రత్యక్షంగా వ్రాసిన వ్రాతలను చదవడం చాల ముఖ్యమైనది. అందుచేతనే వైజ్ఞానిక మరియు పాండిత్య దిన చర్యలు వ్రాసే పత్రికలలో మూలములను వ్రాసే ఆచారమున్నది. క్రొత్త నిబంధన గ్రంథకర్తలు యేసు జీవితములో ఏమి జరిగినదో దానిని గురించి ఖచ్చితమైన వాస్తవములను వ్రాయుటకు చాల శ్రమపడియున్నారు. నాలుగు వివిధ రచయితలు, అందరు యేసు జీవితము మీద వ్రాసిన నాలుగు పుస్తకములు క్రొత్త నిబంధనలోని మొదటి భాగములోనున్నవి. తన పుస్తకారంభములో, " (ఆయన వ్రాసిన సంఘటనలు) ఘనతవహించిన థెయొఫిలా, ఆరంభమునుండి కన్నులార చూచి వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మన మధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటన్నిటిని మొదటినుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని. " (లూకా 1:1-4) అని చెప్పిన ఉదాహరణ ఒక వైద్యునినుండి ఉన్నది.

యేసును గురించిన సంఘటనలు తరువాత వ్రాయబడినవే అనే ఆలోచ చాల సార్లు వివిధ ప్రజలచేత అనుకొనబడే సామాన్యమైన ఆలోచన. ఈ ఆలోచనను ఎల్లప్పుడు ఎదుర్కొనే చాల బలమైన మరియు గంభీరమైన సమస్య ఉన్నది: దీనికి ఏ రుజువు లేదు. క్రొత్త నిబంధనలోని దస్తావేజుల కంటె ఎక్కువ స్పష్టమైన అధికారిక దస్తావేజులు లేవు. క్రొత్త నిబంధనలోని వ్రాతలయొక్క చారిత్రాత్మకతను మరియు నమ్మకత్వాన్ని బలపరుస్తూ 5,500లకు పైగా కాపీలు, వ్రాసిన చర్మపు చుట్టలు, దస్తావేజులు కల్గిన పుస్తకము మరియు ఉదాహరణలు ఉన్నవి. ఆ సంఘటనలకు మరియు కొన్ని దస్తావేజుల కాపీలకు మధ్యగల కాలం వంద సంవత్సరములకంటె తక్కువ (ఉదాహరణకు, యోహానుయొక్క సాక్షిక దస్తావేజు క్రీ.పూ. 124 వ సంవత్సరానికి చెందినది). దీనికి పోల్చి చూచినట్లైతే,

సీసర్ గల్లిక్ యుద్ధాలకు సంబంధించి మాత్రము- ఆ సంఘటనలకు మనము కల్గియున్న మొదటి దస్తావేజులకు మధ్య 1,000 సంవత్సరములున్నవి.
కాబట్టి యేసు మరియు హింస గురించిన విషయమేమిటి? ఈ విషయాన్ని గురించిన వాస్తవమేమనగా యేసు భావావేశంలో శాంత స్వభావమును కనుపరచెను. వాస్తవానికి, యేసు ఎప్పుడును ఖడ్గమునెత్తలేదు లేక ప్రజలపట్ల హింసను ప్రదర్శించలేదు. యేసు అప్పగింపబడినప్పుడు కూడా, ఆయన శిష్యులలో ఒకడు(పేతురు) అతనితో ఒక ఖడ్గమును తీసికొని వచ్చి, దానిని బయటికి తీసి ప్రధాన యాజకుని సేవకుని చెవి తెగ నరికెను. యేసు అతనికి ఖడ్గమును తీసివేయుమని చెప్పి ఆ సేవకుడు గాయమునొందిన చోటును ముట్టి స్వస్థపరచెను. ఆయన శాంత స్వభావముతో తనకు జరిగిన నమ్మక ద్రోహమును, అబద్ధ సాక్ష్యములను మరియు సిలువ మరణమును కూడా అంగీకరించి, హింసను ఏ మాత్రమును నిరోధించలేదు. ఈ విధంగా ఆయన చనిపోతాడని ముందుగానే చెప్పి మానవ జాతి పాపముల నిమిత్తము చనిపోవుటకు దేవునినుండి వచ్చిన అర్పణగా తన్నుగూర్చి చెప్పుకొనెను. ఆయన చివరి మాటలలో, " తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము " అని ఉన్నవి. కావున ఈ ప్రశ్ననుండి మనమందరము నేర్చుకొనవలసిన పాఠమున్నది. నీవు యేసును గూర్చి లేక వేదాలనుగూర్చి, ఏ ఇతర విషయమును గూర్చియైననూ విన్నది నిజమైనదని, విలువకల్గినదని నిశ్చయించుకొనుము. యేసు ఏమి చెప్పాడో, వేదాలు ఏమైనా చెప్పుచున్నవా అని తప్పకుండా చూచుకొనవలెను. మూలమును - అసలైనదానిని కనుగొనుము మరియు అక్కడ ఏమి వ్రాయబడియున్నదో కనుగొనుము. మనము సత్యమును వెంటాడుచుండగా ఇది మనకు సహాయము చేయును.
ఈ ప్రశ్న నిమిత్తము మీకు వందనములు మరియు ఈ జవాబు మనము వినేదానిని పరీక్షించి అది నిజమైనదా కాదా అని తెలిసికొనుటకు దృఢ సంకల్పమునిస్తుందని నిరీక్షించుచున్నాను.

వైయట్ రాబర్ట్సన్.